19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 14 మే 2025

పేజీలు : 8

# ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రం

- తెలంగాణను నైపుణ్య హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం
- ఈ డిసెంబర్ 9న "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ" శాశ్వత క్యాంపస్ ప్రారంభం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13** : తెలంగాణను నైపుణ్య హబ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" మార్గ నిర్దేశంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయను న్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు -2లో




# సిబిఎస్ఈ ఫలితాల్లో ఆల్ఫోర్స్ ప్రభంజనం

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మే, 13 :** సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని మరియు చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్కే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఆధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు నేడు ప్రకటించిన సి.బి.యస్.ఇ. 10వ తరగతి మరియు 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరిక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా కొనసాగుతామని వారు తెలిపారు.

**10వ తరగతి ఫలితాలు:** 500 మార్కులకు మహొహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4% తో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్ రెడ్డి 98.6% తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4% తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2% తో 491 -2లో

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే

# చట్టపరంగా కఠిన చర్యలు

- కరీంనగర్ రూరల్ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి

**చురకలు విలేఖరి, కరీంనగర్, మే, 13 :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి కొత్తపల్లి ఎస్ఐ ఎస్ సామామూర్తి లు ఇసుక అక్రమ రవాణా- చట్టపరమైన చర్యలు అంశం పై ఎలగందల్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళు ్ళ,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు.



మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలి స్తు న్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు -2లో

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- గోదాంలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, గోదాంలను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు అన్నారు. జగి త్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో రూ.13 కోట్ల 38 లక్షలతో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణా నికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు



మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాయల్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జగిత్యాల వ్యవసాయ ఆధారిత ప్రాంత మని, గోదాంల నిర్మాణం అత్యంత ఆవ శ్యకమన్నారు. ఏడాది కాలంలో గోదాంను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని, సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తూ, రేషన్ కార్డు పై బీద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడాలేనిధీ అని ఇది ఒక చరిత్ర అన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, 24 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, దేశంలోనే తెలంగాణలో అత్యంత వరి దిగుబడి ఉందన్నారు. 5 నుండి 10 లక్షల టన్నుల -2లో

## పుష్కరాల పనులు వేగవంతం చేయండి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** మంథని నియోజకవర్గంలోని కాలేశ్వరం సరస్వతి పుష్కరాల పనులను సరిత గతిన పూర్తి చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం రోజున పుష్కర ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున పెండింగ్ పనులు తరుతగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు తయారు చేశారు. అలాగే మంత్రి శ్రీదేవి బాబు ఆదేశాల మేరకు పనులు కూడా జోరందుకున్నాయని ఆయన పేర్కొన్నారు. యూపీలో ఇటీవల జరిగిన కుంభమేళా తరహా ఏర్పాట్లు అదిరిపోవాలని ఆయన అన్నారు. ఉమా మేడం కంటే పది రెట్లు సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రధాని మోడీ మరియు కేంద్ర మంత్రి అమీషాకు ఆహ్వాన అందిస్తామని పేర్కొన్నారు. మోడీని తప్పకుండా రావాలని కోరుతామని వంశీకృష్ణ అన్నారు.

## ఫీల్డ్ చైర్మన్‌గా వాసాల జీవరత్నం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళ వారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్,పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్,విక్టర్,దయాకర్ లతోపాటు సంఘపెద్దలువిశ్వాసులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో మామిడి వ్యాపారుల ధర్నా

**-కామన్ ఆక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**-భారీగా నిలిచిన వాహనాలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** జగిత్యాల మామిడి మార్కెట్ లో కామన్ యాక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం రాత్రి మామిడి వ్యాపారులు మార్కెట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మామిడి వ్యాపారుల ధర్నాతో జాతీయ రహదారిపై గంటకు పైగా వాహనాలు నిలిచిపోయాయి. మామిడి వ్యాపారులు మాట్లాడుతూ జగిత్యాల మామిడి మార్కెట్ లో అధికారులు కొందరు వ్యాపారులకు వత్తాసు పలుకుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. మామిడి సీజన్ ప్రారంభం అయినప్పటి నుండి మార్కెట్ లో కామన్ ఆక్షన్ పాయింట్ ను అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో మార్కెట్ లో కొందరు వ్యాపారులు మాత్రమే తమకు నచ్చినట్లు వేలంపాట పడుతూ రైతులను మోసం చేస్తున్నారు. దీంతో అటు రైతులు, ఇటు వ్యాపారులు నష్టపోతున్నారని, ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించక పోవడంతో తాము ఆందోళన చేపట్టామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ లో కామన్ ఆక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో తాము లైసెన్స్ లు సరెండర్ చేస్తామన్నారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రం

**మొదటి పేజీ తరువాయి...** తెలిపారులి. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనుల పురోగతిని ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి... పనులు సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"ని ఏర్పాటు చేశామని వివరించారు. తెలంగాణ యువతలో ప్రతి కొదవలేదని, కొంచెం సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఓవైపు పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూనే మరోవైపు తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలిదశలో భాగంగా మీరాన్ పేట్‌లోని స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ లో అకడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలు, వైస్ ఛాన్సలర్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటిని ఈ ఏడాది డిసెంబర్ 9న లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం స్కిల్స్ యూనివర్సిటీలో సంబంధిత దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఫార్మా, రిటైల్, లాజిస్టిక్స్, ఏవియేషన్ అండ్ ఎయిర్పోర్ట్ మేనేజ్మెంట్ కోర్సులను అందిస్తున్నామన్నారు. ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని, విజయవంతంగా పూర్తి చేసిన 70 శాతం నుంచి 80 శాతం మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ఏడాది వ్యవధిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఒకేసారి 100 అడుగులు వేయలేమని తెలిసినా... కొందరూ ప్రతిపక్ష నేతలు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. భావితరాల అవసరాల కోసం.. సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నాలుగో నగరంగా "ఫ్యూచర్ సిటీ"ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయాన్ని స్థానికంగా ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వీసీ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు, ఓఎస్డీ కం రిజిస్ట్రార్ చమాన్ మెహతా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సి.బి.యస్.ఇ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

**మొదటి పేజీ తరువాయి....** మార్కులు, డి.హార్షిత్, 489 మార్కులు, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్, 488 మార్కులు, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486 మార్కులు, ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484 మార్కులు, డి.వివే డి.వివేక్ 483 మార్కులు, టి. హార్షవర్ధన్, ఇ.ప్రనీత్ రెడ్డి 482 మార్కులు, ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481 మార్కులు, రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా సమాదానాన్ని



ఇవ్వడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు.

**12వ తరగతి ఫలితాలు:** 500 మార్కులకు వి.సంజీత రెడ్డి 96.4% తో 482 మార్కులు, ఎన్. అనిరుద్ సాయి 96.4% తో 482 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, ఇ.మృనాలిని 94.6% తో 473 మార్కులు, అబ్దుల్ హాక్ 92.2% తో 461 మార్కులు, టి.సాయి విఘ్నేశ్ 92.2% తో 461 మార్కులు, డి.శ్రీహాన్ కౌశిక్, 92% తో 460 మార్కులు, ఎన్. మైత్రేయి 91.2% తో 456 మార్కులుసాదించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90% మార్కులు సాధించారని 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90% మార్కులు సాధింరాన్నారుఎఅహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...** గోదాంల ని ర్మాణం చేపట్టే కార్యక్రమం చేపట్టామని, ఇప్పటివరకు 2.5లక్షల టన్నుల గోదాంలకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ గోదాంల నిర్మాణం తో కూలీలకు ఉపాధి, రైతులకు అత్యంత ప్రయోజనం చేకూరుతుందని, మద్దతు ధర లేని పంటలకు ధర వచ్చే వరకు గోదాంలలో నిల్వ చేసుకోని తర్వాత లాభం పొందవచ్చున్నారు. గత 10 ఏండ్ల లో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మిస్తే, ఈ ఏడాదిలో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించబోతున్నామన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం అవసరం ఉందని, జగిత్యాలకు రైల్వే స్టేషన్ కూడా అందుబాటులో ఉందని,గోదాం అవసరమన్నారు. గోదాంకు వచ్చే రహదారి విస్తరణ చేయాలని,వాహనాల రాకపోకలు గ్రామానికి ఇబ్బంది కాకుండా బైపాస్ రోడ్డు విస్తరణ చేపడతామన్నారు. లక్ష్మి పూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ నిర్మాణం పూర్తి అయిందని, కొంత యంత్ర సామగ్రి కొరత ఉందని దానిని పూర్తి చేయాలని కార్పొరేషన్ చైర్మన్ ను కోరడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, గ్రామంలో ఈజీఎస్ నిధులు,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 60 లక్షల రహదాలు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డిఈ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,సదాశివ రావు,గడ్డం నారాయణ రెడ్డి,చెరుకు జాన్, అంకం సతీష్,మహేశ్వర్ రావు, గిద్దె శంకర్, నారాయణ గౌడ్,బోనగిరి నారాయణ, రాజ గౌడ్, నరేష్, దుమాల రాజ్ కుమార్, సత్తిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ములసపు మహేష్, మహేష్, శేఖర్, గంగారాం, రాజు,కత్రోజ్ గిరి,ప్రవీణ్ రావు,కోటేశ్వర రావు,రవి శంకర్,అధికారులు,రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ...

**మొదటి పేజీ తరువాయి...**అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారి పిల్లలపై కేసుల ప్రభావం పడుతుందని, ఈ ప్రభావంతో తమ పిల్లలు చెడు నడత నడిచే ప్రమాదం ఉందని ఇసుక అక్రమ రవాణాదారులు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటుగా గతంలో కేసులు నమోదైన యజమానులు, అనుమానితులు,గ్రామస్థులు దాదాపు 100 మంది పాల్గొన్నారు

## దుబాయిలో ట్రావెల్ బ్యాన్ కేసులో

# జైలు పాలయిన ఎల్లాపూర్ వాసి

**-సీఎంఓ ద్వారా పరిష్కారానికి జి. చిన్నారెడ్డి హామీ**




**రామ కిష్టయ్య సంగన భట్ల**

యూఏఈ దేశంలోని దుబాయిలో జగిత్యాల జిల్లావాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో ట్రావెల్ బ్యాన్ కు గురై జైలు పాలయిన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్ (27) అనే యువకుడి ఖాతా ద్వారా ఎవరో లావాదేవీలు జరిపినందున అజ్మాన్ లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించింది.మధుకర్ తల్లిదండ్రులు మల్లవ్వ, అంజయ్యలు మంగళవారం హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట ఒక వినతి పత్రం సమర్పించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ప్రజాభవన్ కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకరించారు. సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ప్రజావాణి ఇంచార్జి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.గల్ఫ్ దేశంలో జైలు పాలయిన మధుకర్ కు కాన్సులర్ (దౌత్య) సహాయంతో పాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయ సహాయం అందించి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూ ఢిల్లీ లోని భారత విదేశాంగ శాఖతో, దుబాయి లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతి పత్రం ప్రతిని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికార సంస్థ) కు కూడా పంపారు.

# ముంబాయిలో కటుకం గణేష్‌కు ఘన సన్మానం

**చురకలు విలేఖరి,కోరుట్ల మే 13 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా



మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు, కోశాధికారి భాస రాజ్ కుమార్, అల్లే అశోక్, ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందే లక్ష్మీరాజం, గోనె ప్రతాప్, గుద్దేటి నారాయణ, గుద్దేటి గణేష్ మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, బుగ్గారం తహసీల్దార్ మాజీద్, ధర్మపురి తహసీల్దార్ కృష్ణ చైతన్య లు సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, గోపులాపూర్ గ్రామల్లో తహసీల్దార్లు కృష్ణ చైతన్య, మాజీద్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గోపులాపూర్ సధస్సులో పాల్గొన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటి కప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ ఆదేశించారు.పైలెట్ ప్రాజెక్టు కింద బుగ్గారం మండలంలో నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మధుసూదన్ కోరారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును తహసీల్దర్లు మాజీద్‌తో కలిసి గోపులా పూర్ లో ఆర్డీఓ పరిశీలించి అధికారుల కు పలు సూచనలు చేశారు.అర్జీలు సమర్పిం చేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను నేడు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మధుసూదన్ సూచించారు.ఈ సదస్సు లో ధర్మపురి, బుగ్గారం తహసీల్దార్లు మాజీద్, కృష్ణ చైతన్య,రెవిన్యూ అధి కారులు డిప్యుటీ తహసీల్దార్ శ్రీకాంత్, బుగ్గారం ఆర్ ఐ బాపురెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు సిద్ధం సతీష్ కుమార్, అమీర్, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారం, బల్గురి రామారావు, గంగాధర్, రాజశేఖర్, మదన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్‌లో సీటు



**చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 13 :** శ్రీ విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు కుమార్తె మేడిచల్మే సహస్ర గారు ఇటీవల పూణేలో నిర్వహించబడిన ఆర్మీ బాలికల స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో పాల్గొని ప్రతిభ చూపి, ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్, ఆర్చరీ (విల్లువిద్య) విభాగంలో సీటు సాధించడం మన అందరికీ గర్వ కారణం ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొండ మురళి వారి కార్యవర్గము సంఘ భవనంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు కొండ మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రం, దేశం తరఫున మరియు ప్రతిష్టాత్మకమైన పతాకం సాధించాలని వారు కోరారు.ఈ ప్రతిభావంతురాలిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ మురళి, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్, ఎదులాపురం కుమార్, మద్దెనపల్లి స్వామి, గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి, చుతహరి గజేంద్ర భీష్మాచారి, మ్యాడపు అశోక్, గుగ్గిళ్ళ లక్ష్మణ్, సనుగుల మాణిక్యం, ఏలేశ్వరం రాజన్న, గడిపెల్లి భూమేశ్వర్, చంద్రగిరి రామకృష్ణ, గన్నారపు వంశీ, శంభోజి శ్రీధర్, మేడిచల్మే శంకర్, మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి హ్యాండ్ గ్లౌజులు పంపిణీ



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 13 :** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి హ్యాండ్ గ్లౌజులు పంపిణీ చేయడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజల నుండి చెత్త సేకరించినప్పుడు గాని చెత్త ఎత్తేటప్పుడు గాని హ్యాండ్ గ్లౌజులు తప్పకుండా వాడాలని తెలిపినారు పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 13 :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేణి సతీష్ గౌడ్ 30 ఇటీవల అనారోగ్యంతో మరణించగా మెట్పల్లి పట్టణానికి చెందిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్, బండి లింగస్వామి గౌడ్, ఏనుగు వెంకట్ రెడ్డి, మొర సతీష్ తదితరులు ఉన్నారు.

# ఇద్దరి మృతికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో సోమవారం రాత్రి మద్యం సేవించి వాహనం నడుపుతూ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి ఇద్దరి మృతికి కారకుడైన జగిత్యాల పట్టణానికి చెందిన నస్పూరి మణిదీప్ అనే వ్య క్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి పట్టణంలో హనుమాన్వాడకు చెందిన పాదం మల్లేశం, చిన్నారి ఎవితన్విలు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న క్రమంలో అతివేగంగా కారు నడిపిస్తూ నస్పూరి మణిదీప్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా. ఈ ప్రమాదంలో మల్లేష్, వితన్విలు మృతిచెందారు. మృతుని సోదరుడు పాదం రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, కారు నడుపుతున్న నస్పూరి మణిదీప్ అనే వ్యక్తి మద్యం సేవించి అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనం నడపడంతో ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదానికి కారకుడైన మణిదీప్ పై నాన్ బెయిలెబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మంగళవారం మణిదీప్ ను రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ గీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు తిలోదకాలు... ఇష్టారాజ్యంగా చిత్రీకరణలు...





**రామ కిష్టయ్య సంగన భట్లు...**

ధర్మపురి క్షేత్రంలోని ప్రధాన దైవం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి మూల విరాట్టు ఫోటోలు, వీడియోలు ఇటీవలి కాలంలో అడ్డూ అదుపూ లేకుండా సామాజిక మాధ్యమాల్లో నిత్యం దర్శనం ఇస్తున్నాయి. నిత్య నిజరూప దర్శనం ఫోటోలు, వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్ర విమర్శలకు హేతువు అవుతున్నది.పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మ దేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా “ధర్మపురి” నామాం కితమై, లక్ష్మీ నరసింహా స్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చేందుకు ఇచ్చట వెలసి ఉన్నాడని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. భక్తులకు కుల ఇల దైవమైన లక్ష్మీ నరసింహుని ఫోటోలు ఒకప్పుడు లభించేవే కావు. దశాబ్దాల క్రితం బ్లాక్ అండ్ వైట్ పాత ఫోటోల విక్రయానికి లైసెన్స్ కలిగిన స్థానికుడు రాయంభట్ల సాంబయ్య వద్ద మాత్రమే ప్రధాన దైవ ఫోటోలు లభించేవి. భక్తాగ్రేసరుడు శేషప్ప విరచిత నరసింహ శతక పద్యాల పుస్తకాల పైన కూడా స్థానిక దైవం ఫోటో కాకుండా సాధారణ రూపంలో ఫోటో ఉండేది. పుస్తకాలు, క్యాలెండర్ ల ముద్రణ విషయంలో స్వామి వారి ఫోటో వేసుకునేందుకు దేవస్తానం అధికారుల అనుమతి తీసుకునే విషయం అనివార్యం. అయినా దేవాదయ శాఖ కాని, దేవస్థానం కాని అంత సులభంగా ఫోటో చిత్రీకరణకు, ప్రచురణకు అనుమతి ఇచ్చేవి కావు.ప్రస్తుతం ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి వారి ఫోటోలు వీడియోలు ఫేస్ బుక్, యూ ట్యూబ్ లే కాక ఎన్నో చానళ్లు, వ్యకిగత పోస్టింగులలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాలలో, ఫ్లెక్సీలలో ఎక్కడ పడితే అక్కడ ఉంటున్నాయి. ఇటీవలి కాలంలో స్వామివారి నిత్య అలంకరణ ఫోటోలు వీడియోలు అంతటా అగుపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల పూర్వ అనుమతులు ఉంటున్నాయో లేదో తెలియదు కాని షార్ట్ ఫిల్మ్స్, వీడియోలలో ఎక్కువగా చిత్రీకరించ బడుతున్నాయి. ఆగమ శాస్త్రానుసారం స్వయంభూ మూర్తుల వీడియో, ఫోటో తీయకూడదని అనుభవజ్ఞులైన పండితులు చెపుతారు.ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానంలో ... ఫోటోలు వీడియోలు తీయరాదని బోర్డులు కూడా ఉంచారు.నిజరూపం వీడియో నిత్యం వచ్చే భక్తులు తీయడాన్ని గమనించిన దేవాదాయశాఖ ఉద్యోగులు సెల్ఫోన్ లు లాక్కున్న, తర్వాత తీసిన చిత్రాలను తొలగించి తిరిగి ఫోన్లు ఇచ్చిన సంఘటనలు సర్వసాధారణమే. సింహాచలం తదితర దేవస్థానాలలో నిజరూప దర్శన ఫోటోలను ఫోటోల వీడియోల చిత్రీ కరణ చేసి, వైరల్ చేసిన సందర్భాలలో దేవస్థానం అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడాలు కూడా జరిగాయి.

**ఇదిలా ఉంటే...ఇటీవల**

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి అభిషేక ప్రత్యేక పూజలు ఆసాంతం స్టాండింగ్ కెమెరాలు ఏర్పాటు చేసుకుని వీడియో చిత్రీకరణ చేయడం విమర్శలకు హేతువు అయింది. వేద పండితులు నిత్యం కూర్చునే స్వామి సన్నిధి మంటపంలో స్టాండులు పెట్టి మరీ గంటలకు పైగా ప్రత్యేకించి లక్ష్మీ నరసింహ మూర్తుల మూల విరాట్టుల నిజ రూపాలను చిత్రీకరించడం చర్చోప చర్చలకు తావు ఇచ్చింది. 500 రూపాయల ప్రత్యేక అభిషేక టిక్కెట్లు తీసుకున్న భక్తులు తాము లక్ష్మీ నరసింహుల దర్శనాలు సరిగా చేసుకునే అవకాశం నీరుగారి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వామి నిజ రూపాన్ని గంటల కొద్దీ వీడియో తీసేందుకు దేవాదాయ శాఖ అధికారుల పూర్వ అనుమతులు ఉన్నాయా లేదా అనేది స్పష్టంగా ఉపస్తితులైన విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు చెప్పలేక పోయినా, నిజ రూప ఫోటోలు వీడియోలు తీయడానికి అధికారులు అనుమతించ రాదని స్థానికులు ముక్త కంఠంతో చెపుతున్నారు. ఇకనైనా ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలను పాటింప చేసి, సాంప్రదాయాలను పరిరక్షించి, మూల విరాట్టు ఫోటోలు, వీడియోలు బంధింప పడకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని శ్రామికులు ముక్త కంఠంతో కోరుతున్నారు.





## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మే 13 :** ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి పంట కోసి నెల రోజులు కావస్తున్న ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆగమేఘాల మీద కోనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించిన అనంతరం కన్నెత్తి చూడటం లేదన్నారు. ఆకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, రైతులకు మౌళిక వసతులు కల్పించడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, జెడి. సుమన్, నేమురి సత్యనారాయణ, రాజాగౌడ్, బట్టు శేఖర్, రైతులు తదితరులున్నారు.

## మందుబాబుకు 4 రోజుల జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 13 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల ట్రాఫిక్ మల్లేష్ పట్టణంలోని పలు కూడళ్లలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి గోవిందపల్లి చౌరస్తా వద్ద పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన బసంత్ ఠాకూర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. మంగళవారం అతనిని కోర్టు హాజరుపర్చగా న్యాయమూర్తి కరుణాకర్ నిందితునికి నాలుగు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడంతో నడిపే వారు ప్రమాదాలు ఎదుర్కోవడమే కాకుండా ఇతరులకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు తప్పక పాటించాలని సూచించారు.

## ప్రభుత్వ అనుమతుల ప్రకారం మీ సేవలు నిర్వహించాలి



**చురకలు విలేకరి, రాయికల్, మే13 :** ప్రభుత్వ అనుమతుల ప్రకారం కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మీ సేవలు నిర్వహిస్తున్నారని రాయికల్ పట్టణం, మండలంలోని ఇటిక్యాల్, అయోధ్య గ్రామ ప్రజలు మంగళవారం తహసిల్దార్ ఖయ్యూంకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె ప్రజలకు మీసేవ సౌకర్యాలు అందాలని ప్రభుత్వం ఆయా గ్రామాల్లో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఉన్న గ్రామాల్లో కాకుండా రాయికల్ పట్టణంలో మీ సేవలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్న గ్రామాల్లోనే మీసేవ కేంద్రాలను నడిపి పల్లె ప్రజలకు,రైతులకు, విద్యార్థులకు,యువతకు, వ్యాపార, వాణిజ్య సౌకర్యాలు,అనుమతులు వంటి పౌర సేవలు స్థానికంగానే అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రాంతానికి మంజూరైన మీ సేవను వేరే చోట నడిపిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టానన్నారు.ఈ కార్యక్రమంలో పాలెపు బాలరాజు,ఎడమల జీవన్ రెడ్డి,మసీదు రమేష్, గన్నె రాజారెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఏఎంసీ చైర్మన్లు

**-రైతులకు ఇబ్బందులు కలుగ కుండా చూడండి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 :** రైతులకు ఇబ్బందులు కలుగ కుండా చూడాలని ఏఎంసి చైర్మన్లను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ బాయి,పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి లు కలిసి మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రుల క్వాటర్లో మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ మార్కెట్ కమిటీ పరిధిలలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు ఇప్పించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రిని కలవడానికి వెళ్ళిన చైర్మన్లను మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాలువా లు కప్పి సన్మానించారు,మార్కెట్ కమిటీ పరిధిలో వరి ధాన్యం కేంద్రాల్లో వరి ధాన్యాన్ని తూకాలు వెసి వెంటది వెంట తమకు కేటాయించిన రైస్ మిల్లులకు పంపించే ఏర్పాట్లు పర్యవేక్షించి పూర్తి చేయాలని చైర్మన్‌లకు సూచించారు.ఈ సందర్భంగా అక్కడే ఉన్న రాష్ట్ర మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలను చైర్మన్లు కలిసి వివిధ సమస్యలను వారు విన్నవించారు.వారి వెంట డైరెక్టర్ మహమ్మద్ ఖాజా , కాంగ్రెస్ నాయకులు షకీల్ ఉన్నారు.

# నిత్యం షీ టీంలు నిఘ ఉంటాయి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** నిత్యం షీ టీంలో నిఘా ఉంటాయని ఎస్సై లావణ్య అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు పెద్దపెల్లి,ట్రినిటీ జూనియర్ కాలేజీ లో పాలిసెట్ ఎక్సమ్ రాసే పిల్లల తల్లిదండ్రులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని స్పష్టం చేశారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత , మౌనిక , మరియు సురేష్ పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ అందజేసిన సిపి



**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మే, 13 :** ఇటీవల అనారోగ్యం తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## నేను సైతం యుద్ధానికి వెళ్తా...

**-బిజెపి అధ్యక్షుడు తీగల శ్రీధర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** నేను సైతం యుద్ధానికి వెళ్తానని రామగిరి మండలం సేంటినరీ కాలనీ బిజెపి పట్టణ అధ్యక్షుడు సెంటనరీ కాలనీ తీగల శ్రీధర్ తెలిపారు.రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ ఆర్మీ నోటిఫికేషన్ రావడం వల్ల అప్లికేషన్ పెట్టుకున్నాడు ఫాలెగాం ఉగ్రవాదుల దాడి తర్వాత ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరిగింది దానిలో భాగంగా ఇండియా ఆర్మీ 18 వయసు నుండి 42 వయసు వరకు అవకాశం కల్పించారు .యుద్ధం చేసేవారికి సహకరించాలని దేశం మీద ప్రేమ ఉన్నవాళ్లు అప్లికేషన్ పెట్టుకోవాలని నోటిఫికేషన్ జారీ చేశారు దానిలో భాగంగా దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో జన్మభూమి రుణం తీర్చుకోవాలని ఆర్మీకి సహాయ సహకారాలు అందిస్తానని బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ అప్లికేషన్ పెట్టుకున్నాడు దీనిని బిజెపి సీనియర్ నాయకులు అందరూ అభినందించారు. బిజెపి ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మల్మారి శ్రీనివాస్ మెరుగు శ్రీకాంత్ ధీరజ్ సంపత్ వారి కుటుంబ సభ్యులు కూడా అతనిని అభినందించారు తీగల శ్రీధర్ కుటుంబానికి అందరూ అభినందనలు తెలిపారు. శ్రీధర్ వాళ్ళ నాన్న సింగరేణి ఎంప్లాయ్ రిటైర్మెంట్ అయ్యాడు వాళ్ల అన్న జిమ్ము కోచ్ ఇద్దరూ అక్కలు ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కన్నుల పండుగగా రేణుకా ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణ వేడుకలు మంగళవారం కన్నుల పండుగగా జరిగింది.ఎల్లమ్మ పట్నాలు ,నాగెల్లి పెద్ద పట్నం వేశారు.పోతరాజులు సిద్దులు శ్రీ రేణుక ఏల్లమ్మ గుడి చుట్టు తిరుగుతూ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు,గావు పట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఓడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించి కానుకలు సమర్పించారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణమహొత్సవంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నరసయ్య పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు మెండె శ్రీనివాస్ యాదవ్, శెట్టిపల్లి బాలయ్య, నాయకులు దత్త్రాద్రి గౌడ్, బండారి బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రాజయ్య,గౌడ సంఘం ప్రతినిదులు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దుర్వేషావలీని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులోని దుర్వేషావలీ ( దర్శావుల గుట్ట ) ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు.దుర్వేషావలీ ఉరుసు ఉత్సవాలను సింగారం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ అజీజ్ భాయి ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.ఈ నెల 14, 15 తేదీలలో బుధవారం గురువారం నిర్వహించే ఉరుసు ఉత్సవాలలో భాగంగా ముంబై నగరానికి చెందిన కళాకారులతో కవాలి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.రెండు రోజులపాటు జరిగే ఈ ఉరుసు ఉత్సవాలకు ముంబాయి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ కరీంనగర్ గంభీరావుపేట, కామారెడ్డి సిరిసిల్ల నిజామాబాద్ వివిధ నగరాలకు చెందిన ముస్లిం మత పెద్దలు ముస్లిం మతస్తులు ఈ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన హిందువులు సైతం సుమారు 30 వేల మందికి పైగా ఉరుసు ఉత్సవాలను తిలకరించడానికి వస్తారు.వారందరికీ రెండు రోజులపాటు భోజన వసతులతో పాటు కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు అజీజ్ బాయి తెలిపారు.ఏర్పాట్లను అక్కడే ఉండి



పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు అజీజ్ భాయి గౌస్ భాయి లతో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండా డి రామ్ రెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాలెడ్డి గంట బుచ్చాగౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్,సిద్రం నాగరాజు యాదవ్, సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాసరవేణి దేవయ్య లు మాట్లాడి అక్కడ పరిశీలించారు.

# రక్తదానం ఒక ప్రాణాన్నే కాదు కుటుంబాన్ని రక్షిస్తుంది

**-బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 13 :** ప్రమాదకర పరిస్థితుల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 66 సార్లు రక్తదానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన చింగనవేని గంగన్న



(55 ఏళ్లు) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన నరం ఇన్ఫెక్షన్ తో చికిత్స పొందుతున్న వ్యక్తికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్స్ సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ లో పేషెంట్ బంధువులు సంప్రదించగా బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు బేతి మహేందర్ రెడ్డి కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తం దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 66 సార్లు ఓ నెగటివ్ రక్తం దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్యాంగా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ ద్వారా అభినందించగా, అలాగే బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

### ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులకు

# ప్రభుత్వ పాలసీ ప్రకారం ఇసుక ఇప్పించాలి

**-కలెక్టర్ వెంటనే స్పందించాలి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 13 :** ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇసుకను తక్కువ ధరకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు మండల తహసీల్దార్ ఇసుక తెచ్చుకోవడానికి కమర్షియల్ ఇసుక ట్రాక్టర్లకు పర్మిషన్ ఇస్తుందని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఇసుక పేరుతో ఫ్లెక్సీ కట్టి ట్రాక్టర్ల ముందు భాగంలో కనబడేలా కట్టుకోని ఇసుక తెచ్చుకోవాలని ఆయన కోరారు, ఇట్టి అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుమ్మాటి నరసయ్య మాట్లాడుతూ పలువురి విజ్ఞప్తుల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చౌకగా తక్కువ ధరలకు ఇసుక లభించాలనే సదుద్దేశంతో పర్మిషన్లు ఇప్పించాలని జిల్లా కలెక్టర్కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, పందర్ల లింగం గౌడ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మల్లారెడ్డి గుర్రపు రాములు బందారి బాల్రెడ్డి , నంది కిషన్, మాజీ సర్పంచ్ పడిగెల రవీందర్ గుప్తా,ఏ ఏం సి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, పొన్నాల తిరుపతిరెడ్డి ,నాయకులు రొడ్డ రామచంద్రం సిర్రం నాగరాజు యాదవ్ , చంద్రారెడ్డి గంట బుచ్చాగౌడు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మిరియాల్ కర్ చందు ఆజ్మీర రామ్ సింగ్ నాయక్ భూక్య నవీన్ నాయక్, భూక్య చంద్రూనాయక్ , సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు,

# ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా రామగుండం-3 ఏరియా ఉపరితల గనులలో ఖాళీగా ఉన్న టెక్నీషన్లను, సూపర్వైజర్లను అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న సీనియర్ సీనియర్ టెక్నీషియన్లకు అవకాశం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేస్తున్న వారికి గమ్ షూస్ కంపనీ ఇవ్వడం, నూతన ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లు కొనుగోలు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో అందరికీ అలవెన్సు ఇవ్వడం, ఓసిపి-1, ఓసి పి- 2 లలో గ్రేడర్స్, డోజర్స్ , వాటర్ ట్యాంకర్స్ అవలబులిటి పెంచి అందుబాటులో ఉంచడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పరికరాలు అమర్చడం, పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు, కుర్చీలు మొదలగు పరికరాలు అమర్చడం, మోటర్ వెహికిల్ డ్రైవర్లకు బూట్లు ఇవ్వడం, కాలనీ, గనుల వద్ద కోతుల బెడదా ను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడం, లాంటి ఎనిమిది అంశాలపై చర్చించారు. ఈ




సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు వై.వి.రావు, డి.తిరుపతి రావు, గంగాధర్, రాజు, ఎస్పోటుజిఎంలు బండి సత్య నారాయణ, బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్,ఉదయభాస్కర్, చంద్ర శేఖర్, అధికారులు మతీన్ హస్సేన్, షబిరొద్దీన్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 13 :** దేశంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, రైతు కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా ఈ నెల 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ చాయ్ వాలా పేరుతో దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, హక్కులను హరిస్తున్నారని,44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తెచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను అదాని, అంబాని లకు కట్టబేడుతున్నారని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద బడుగు బలహీన వర్గాలకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేసి కోట్లాది మంది కూలీలకు పని కల్పిస్తుంటే నరేంద్రమోదీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నారని,పని రోజులు తగ్గిస్తున్నారని, పని ప్రదేశాల్లో పనికి ముందు పనికి తర్వాత కూలీలను ఫోటో అప్లోడ్ చేసే విదానాన్ని తెచ్చారని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, రోజు వారి కూలి 600 చెల్లించాలని, వేసవి భృతి యధావిధిగా కొనసాగించాలని,పని ప్రదేశాల్లో కొలతలు లేకుండా పని కల్పించి బిల్లులు చెల్లించాలని,ఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయడం ఆపాలనే, ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని, ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్రలను మానుకోవాలని కోరుతూ 20 వ తేదీన కూలీలు ఉపాధి హామీ పనులను బంద్ చేసి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బి కె యం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, ఏ ఐ ఏ డబ్లు యు జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకరిసంపత్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న అధికారికి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** సింగరేణి సంస్థ ఆర్జీ టు ఏరియా వర్క్ షాప్ లో డీజీఎం గా విధులు నిర్వహించి ఏజీఎం పదోన్నతితో భూపాలపల్లి కి ఏరియా ఇంజనీర్ గా బదిలీపై వెళుతున్న ఎర్రన్న ని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య మరియు ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. భూపాలపల్లి ఏరియా ఇంజనీర్ గా పదోన్నతి పై వెళుతున్న ఎర్రన్న వెళ్లిన చోట కూడా మంచి పేరు సంపాదించి సంస్థకు హితోదికంగా తోడ్పడాలని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రాముడు, ఓసిపి శ్రీ ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎంలు ధనుంజయ ఎస్ అనిల్ కుమార్ , మురళీకృష్ణ, మాధవరావు, సుజన్ మెహర, నరసింహులు మరియు ఏరియాలోని ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఐన్టియుసి మాత్రమే

## -సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడేది కేవలం ఐఎన్టీయూసీ మాత్రమే అని కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి అన్నారు. సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సెంటినరి కాలనీ ఆఫీసులో ఆర్ జి-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా చేసిన విచ్చేసిన ఎస్ సి ఎం ఎల్ ఐ యు ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ ఈ నెల 8వ తారీకు నాడు హైదరాబాద్ నారాయణ గూడ ఐ ఎన్ టి యు సి ఆఫీసులో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్- ఐ ఎన్ టి యు సి కోర్ కమిటీ సమావేశానికి కోర్ కమిటీ సభ్యులతో పాటు అన్ని ఏరియాలకు సంబంధించిన వైస్ ప్రెసిడెంట్ లతో సమావేశం నిర్వ



హించడం జరిగింది.ఇట్టి సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం గురించి ప్రణాళిక తయారు చేయడం జరిగింది, అనంతరం జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి తో చర్చించడం జరిగింది, అనంతనం సి & ఎం డి బలరాం నాయక్ ని కలిసి మెమోరండం ఇచ్చిఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది అని సి & ఎండి సానుకూలంగా స్పందించడం జరిగింది అని పేర్కొన్నారు, ఇట్టి విషయాల గురించి ప్రభుత్వ పెద్దలు ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు ని కలిసి సింగరేణి సంస్థ మన రాష్ట్రంలోనే గాక వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంతో పాటు, సోలార్, విండ్ ప్రాజెక్టుల పైన కూడా దృష్టి పెట్టింది, కాబట్టి సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాల ద్వారా వచ్చిన యువత పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసినవారు వేల సంఖ్యలో ఉన్నారు, దాంట్లో అమ్మాయిలు కూడా ఉన్నారు, కాబట్టి ఒక సాఫ్ట్వేర్ కంపెనీ నెలకొల్పాలని అదేవిధంగా సింగరేణికి సంబంధించిన అనేక పనిముట్లు తయారు చేసే ఫ్యాక్టరీలను సింగరేణి ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగింది. సొంత ఇంటికల కొరకు సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని చెప్పి కోరడం జరిగింది, ఈ విధమైన సమస్యల పరిష్కారానికి మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ జి త్రి ఏరియాలో మ్యాన్ పవర్ తక్కువ ఉండడం వలన ఇబ్బంది పడుతున్న సమయంలో, అదేవిధంగా ఏ ఎల్ పి నుండి చాలా కాలంగా సర్ఫేస్ తీసుకోకపోవడం, మేనేజ్మెంట్ తోని మాట్లాడి 150 మంది జనరల్ అసిస్టెంట్ లను ఓపెన్ కాస్ట్ కు పారదర్శకంగా వేయించిన ఘనత ఐ ఎన్ టి యు సి దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శులు గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి ఆర్ జి-1 ఏరియా ఉపాధ్యక్షులు కే సదానందం, బ్రాంచ్ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, బ్రాంచ్ అడ్వైజర్ జే దామోదర్ రావు, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎమ్ రాజకుమార్, పిట్ కార్యదర్శిలు జి వెంకటస్వామి, మండల కొమురయ్య,అసిస్టెంట్ ఫీట్ కార్యదర్శులు ఎం వెంకటేష్, ఐ రెడ్డి మధు, సర్వన్,నాయకులు ప్రేమ్ కుమార్, సదానందం, శ్రీనివాస్, తారా చంద్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశువుల రవాణా, వధపై అవగాహన సదస్సు

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మే, 13 :**

కరీంనగర్ పట్టణంలోని పశువుల రవాణా మరియు వధకు సంబంధించిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ఏసీపీ కార్యాలయంలో పశువుల రవాణాదారులతో మరియు మాంసం విక్రయదారులతో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణ ఏసీపీ హాజరయ్యారు.అలాగే, పలువురు ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు. పశువులను తరలించేటప్పుడు మరియు వాటిని వధించేటప్పుడు పాటించవలసిన చట్టపరమైన నిబంధనలను ఏసీపీ వివరించారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.పశువుల రవాణా సమయంలో వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుమతులు మరియు వధశాలల వద్ద పాటించవలసిన పరిశుభ్రత వంటి అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు కూడా తమ సూచనలు మరియు సలహాలు అందించారు.ఈ సమావేశం పశువుల రవాణాదారులు మరియు మాంసం విక్రయదారులకు నియమ నిబంధనలపై



స్పష్టమైన అవగాహన కల్పించిందని ఏసీపీ తెలిపారు. చట్టాన్ని గౌరవిస్తూ, నిబంధనల ప్రకారం తమ కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపి వెంకటస్వామితో పాటు కరీంనగర్ వన్ టౌన్ మరియు టూ టౌన్ ఇన్స్పెక్టర్ లైన బిల్లా కోటేశ్వర్ సృజన్ రెడ్డిలు పశువుల రవాణాదారులు మరియు మాంసం విక్రయదారులు పాల్గొన్నారు.

# హోంగార్డుల బదిలీల కోసం దర్బార్

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మే, 13 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో తాత్కాలిక ప్రాతిపదికన కొత్త జిల్లాలకు కేటాయించబడిన హోంగార్డుల సంఖ్య ఆధారంగా బదిలీలు జరిగాయి.అప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఏడాది కాలపరిమితి ప్రాతిపదికన అన్ని జిల్లాల్లో బదిలీలు జరుగుతున్నాయి.కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీపై వెళ్లిన హోంగార్డులకు గత 9 సంవత్సరాలుగా బదిలీలు జరగలేదని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.వారి అభ్యర్థన మేరకు త్వరలో బదిలీలు చేపడతామని ఆయన హామీ



ఇచ్చారు.బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇందు కోసం పోలీస్ కమిషనర్ అధ్యక్షతన ఇద్దరు ఏసీపీలు, ఏవో మరియు ఒక రిజర్వ్ ఇన్స్పెక్టర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు.కరీంనగర్‌కు 300 మంది హోంగార్డుల సంఖ్య కేటాయించబడిందని ఆయన తెలిపారు. జగిత్యాల,సిరిసిల్ల,సిద్దిపేట, హన్మకొండ, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు బదిలీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని గౌష్ ఆలం స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏటా హోంగార్డుల బదిలీలు చేపట్టాల్సి ఉండగా, గత కొంతకాలంగా అవి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గతంలో బదిలీ పై వెళ్లిన వారి అభ్యర్థన మేరకు బదిలీలు జరగనున్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో ముని రామయ్య ఏసిపి లు మాధవి, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , సురేష్ లతో పాటు హోమ్ గార్డులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 13 :** గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో గల ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల్లో తూకం వేసిన వరి ధాన్యం బస్తాలను వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా రైతుల వివరాలు ఆన్లైన్లో డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇక్కడ మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, డిఎం జితేందర్, తహసిల్దార్ వీర్ సింగ్, నాయబ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఏపిఎం దేవరాజ్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 13 :** జగిత్యాల పట్టణంలో గత రెండు దశాబ్దాలుగా బైక్ మెకానిక్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న అంతర్గాం గ్రామానికి చెందిన శ్రీను, ప్రవీణ్ లను మంగళవారం కళాశ్రీ అధినేత గుండేటి రాజు సన్మానించారు.ఇద్దరు అన్నదమ్ములు గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి పట్టణ ప్రజలకు ద్విచక్ర వాహనాల మెకానిక్ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.నీతి నిజాయితీగా మెకానిక్ రంగంలో తమ వంతు సేవలందిస్తూ ప్రజల నుండి మంచి ఆదర్శ మెకానికులు గా గుర్తింపు పొందారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆరు పరీక్షా కేంద్రాలు కోరుట్ల పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంలో 2190 విద్యార్థులకు గాను 2085 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, కోరుట్ల పట్టణం కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 1330 విద్యార్థులకు గాను 1253 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అరిగెల అశోక్ తెలియజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మొత్తం పాలీసెట్ పరీక్షకు అలర్ట్ అయిన విద్యార్థుల సంఖ్య 3520కి 3338 మంది విద్యార్థులు హాజరై 94.8 శాతం పరీక్షకు హాజరయ్యారని ప్రొఫెసర్ అరిగేలా అశోక్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సహ కోఆర్డినేటర్ గా సమన్వయకర్తగా డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్, అసిస్టెంట్ సమన్వయకర్తగా డాక్టర్ పడాల తిరుపతి, ప్రతీక, రూట్ అధికారులుగా డాక్టర్ జి చంద్రయ్య, డాక్టర్ కోలగాని మహేష్, ఎస్ కె ఎన్ ఆర్ పరీక్ష కేంద్రంలో పరిశీలకులుగా డాక్టర్ ఆర్ దశరథం విధులు నిర్వహించారు. వీరితో పాటు టెక్నికల్ సాంకేతిక విభాగంలో ఎం గణేష్ ముఖ్య భూమిక పోషించారని వారు పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణలో పాల్గొన్న అధికార గణాంకానికి ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ వారికి, విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# సజావుగా జరుగుతున్న టి.జీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ్రు**
**-పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 : సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ్రు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ్రు తంగళ్ళపల్లి,గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ – 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టీ.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపరిటెండెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**
**-దుద్దెనపల్లి, బొమ్మకల్ లో భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన**



చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 13 : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు.రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సుల్లో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సుల్లో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞాన నదిలో ముక్తి స్నానం: సరస్వతీ పుష్కరాల వైభవం

**-మే 15 నుండి సరస్వతి పుష్కరాలు**

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది.ఇది కేవలం జల సంధి కాదు.ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం.వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తధీ సింధుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించి నప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించబడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమి పై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది.బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి.గంగ,యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి.

# మలేషియాలో జగిత్యాల వాసి అదృశ్యం



**-ఆందోళనలో కుటుంబసభ్యులు**
**-ఆచూకీ కనుగొనాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి విన్నపం**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 14 : జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సీపూర్ గ్రామానికి చెందిన కారం నర్సయ్య అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా మలేషియాకి వెళ్తూ ఉపాధి పొందుతున్నాడు. గత ఏడాది నుండి నర్సయ్య తన కుటుంబసభ్యులకు ఫోన్ కూడా చేయకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవలే మలేషియాకు చెందిన ఓ వ్యక్తి ద్వారా నర్సయ్య మృతి చెందినట్లు సమాచారం అందిందని, దీంతో ఆందోళనకు గురైన బాధిత కుటుంబసభ్యులు మంగళవారం మాజీ మంత్రి జీవన్రెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్నారు. దీంతో స్పందించి మాజీ మంత్రి జీవన్రెడ్డి బాధితుడు కారం నర్సయ్య ఆచూకీ కనుగొనేందుకు తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ బోర్డు సభ్యులు మంద భీంరెడ్డికి ఫోన్ చేసి వివరాలు సేకరించాలని కోరారు. త్వరలోనే కారం నర్సయ్య ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తామని బాధిత కుటుంబానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి భరోసానిచ్చారు.

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు



**-నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు**
**-కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**
**-ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్/ ఇబ్రహీంపట్నం మే 13 : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి మండలంలోనిఆరపేట,ఇబ్రహీం పట్నం మండలంలోని వర్షకొండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారు లను అడిగి తెలుసుకున్నారు.వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యంను మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నా మని, ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు.కొనుగోలు కేంద్రా లకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం రవాణాలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో మెట్ పల్లి ఆర్డీఓ,శ్రీనివాస్ డీఎస్ఓ,డీఎం,మండలా ల తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.